క్లుప్తంగా

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ



మహిళలకు కిట్లు అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో సమకూర్చిన మెడికల్ కిట్లను శుక్ర వారం పట్టణంలోని గ్రంథాలయం ఎదుట ట్రస్టు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఆశ కార్యకర్తలు కలిసి గర్భిణులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్య క్షుడు పత్యానాయక్, ట్రస్టు సభ్యులు జగన్, నాయకులు గణేశ్, దేవేందర్, శివ, గిరి, శ్రీశైలం, రవి, కిషోర్‌నాయక్, నిరంజన్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో రెండు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మాజీ సర్పంచ్ శ్రీశైలం తదితరులు ఇటీవల కోరడం తో నిధులు మంజూరు చేశారు. శుక్రవారం లైట్లను బిగించారు. వీలైనంత త్వరగా లైట్లను ప్రారంభిస్తామని శ్రీశైలం తెలిపారు.

గాయపడిన యువకులకు పరామర్శ

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన భరత్, మధులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడి, నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు నర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డిలు శుక్రవారం వారిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

మహాసభలను జయప్రదం చేయండి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నేతలు

ఇబ్రహీంపట్నం: ఎస్‌డబ్ల్యూఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సం ఘం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధ్యక్షుడు నర్సింహ, డిపో కార్యదర్శి పి.జంగయ్య, కోశాధికారి దిలీప్‌నాయక్‌లు కోరారు. ఖమ్మం లో శని, ఆదివారాల్లో జరగనున్న సభలకు డిపో కార్మికులు తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈ సభల్లో కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వాటి పరిష్కారానికి తీసు కోవాల్సిన చర్యల గురించి ప్రణాళిక రూపొంది స్తామని తెలిపారు.

జేఈఈ ర్యాంకర్‌కు సన్మానం



తరుణ్‌ను సన్మానిస్తున్న వెంకటేశ్

ఆమనగల్లు: జేఈఈ అడ్వాన్స్‌లో జాతీయ స్థాయిలో 56వ ర్యాంకు సాధించిన తరుణ్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సన్మానించారు. శుక్రవారం నగరంలోని ఉప్పల నివాసంలో నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మం డలం గాజులోనిబావి తండాకు చెందిన విద్యా ర్థి రమావత్ తరుణ్, తండ్రి రవినాయక్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా విద్యార్థిని సన్మానించి, ఉన్నత విద్యకు అం డగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో నాయకులు సూర్యప్రకాశ్‌రావ్, లక్ష్మణ్‌నా యక్, కృష్ణ, వంశీ, రమేశ్, దేవ్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఇబ్రహీంపట్నం: రైతులను ఇబ్బంది పెట్టొద్దు అని, వారు లేనిదే రాజ్యం లేదన్న సత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని బీఆర్ఎస్ నాయకుడు, ఎంపీటీసీల ఫోరం ఇబ్రహీం పట్నం మండల మాజీ అధ్యక్షుడు భరత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ.. నియోజకవర్గంలోని ఔటర్ రింగు రోడ్డు పరిసరాల్లోని అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంప ట్నం మండలాల రైతుల ఖాతాల్లో.. రైతు భరోసా నిధులు జమ చేయకపోవడం దారుణ మన్నారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించకుండా అన్యాయం చేస్తుందని ఆరో పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ప్రతి సీజన్‌లో అడగక ముందే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందని గుర్తుచేశారు. అర్హు లైన రైతులందరికీ 'భరోసా' ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

దండిగా దరఖాస్తులు

- భూ సమస్యలపై 1,866 అర్జీలు
- అత్యధికంగా సాదాబైనామా, టీఎం-33లవే..
- రెండేళ్లుగా ఇవే సమస్యలు
- శాశ్వత పరిష్కారం కోసం రైతుల ఎదురుచూపు



నానక్‌నగర్ రైతు సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డీటీ కీర్తి సాగర్ (ఫైల్)

యాచారం: రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణి పోర్టల్‌కు బదులు కొత్తగా భూ భారతి చట్టం తెచ్చింది. అందులో భాగంగా యాచారం మండల పరిధిలో జూన్ 3 నుంచి 18 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించగా.. భూ సమస్యలపై దండిగా దరఖాస్తులు వచ్చాయి. ప్రతి గ్రామం నుంచి వందల సంఖ్యల్లో అర్జీలు వచ్చి చేరాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇవే సమ స్యలపై గతంలో రూ.వేలు ఫీజులు చెల్లించి దరఖాస్తు చేసుకున్నా, కాలికి బలపం కట్టుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కార మార్గం దొరకలేదని బాధిత రైతులు పేర్కొంటు న్నారు. ప్రస్తుతం రెవెన్యూ సదస్సుల్లో విన్నవించు కున్నామని, ఇప్పుడైనా సమస్య తీరేనా అని అను మానం వ్యక్తంచేస్తున్నారు.

మొత్తం 2,555 సమస్యలు

భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహించిన సద స్సుల్లో మండల పరిధి 24 గ్రామాల నుంచి 1,866 భూ సమస్యలపై అర్జీలు వచ్చాయి. అత్యధికంగా మంతన్‌గౌరెల్లి, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, యాచారం, చింతపట్ల, మాల్, నల్లవెల్లి, తక్కళ్లపల్లి, నస్దిక్‌సిం గారం గ్రామాల్లో అందాయి. వాటిల్లో ఎక్కువగా సాదాబైనామా, టీఎం- 33 మ్యాడ్యుల్స్ సమ స్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నారు. రెండే ళ్లుగా మండల పరిధి గ్రామాల్లో 2,555 భూ సమస్యలు ఉన్నాయి. అందులో కేవలం 689 పరి ష్కారం కాగా.. 1,866 అలానే ఉన్నాయి. పరి ష్కరించబడిన వాటిల్లో ఎక్కువగా పైరవీలు, డబ్బులు చెల్లించినవే ఉన్నాయి. ఆ మార్గంలో వెళ్లని వారు దస్త్రాలు అలాగే ఉండిపోయాయి.

ఆ గ్రామాల్లో సదస్సుల బహిష్కరణ

యాచారం మండల పరిధి నక్కర్తమేడిపల్లి, నానక్ నగర్, కుర్మిద్ద, తాడిపర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో 9,851 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమిని ఫార్మాసిటీకి సేకరించేందుకు నిర్ణయిం చారు. అందులో 7,640 ఎకరాలకు పరిహారం అందజేసి స్వాధీనం చేసుకున్నారు. ఫార్మాకు పట్టా భూములు ఇవ్వడం లేదని, పై నాలుగు గ్రామాల్లో 2,211 ఎకరాల పట్టా భూమిని టీజీఐ ఐసీ పేరిట మార్చేసి, రికార్డుల నుంచి రైతుల పేర్లను తొలగించారు. దీనికి ఆగ్రహించిన బాధితులు.. ఆ భూమిని తమ పేరిట మార్చాలని డిమాండ్ చేస్తూ.. నిరసనగా ఆ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను బహిష్కరించారు. మొం డిగౌరెల్లిలో సర్వే నంబరు 19,68,127లలో 820 ఎకరాలకు నోటిఫికేషన్ వేయడంతో అక్కడ కూడా తక్కువ సమస్యలు ఉన్నాయి. మొత్తం 24 గ్రామాల్లో 5 మినహా 19 పంచాయతీల్లోనే భూ సమస్యలపై 1,866 అర్జీలు అందాయి.



రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులు

ఆందోళన వద్దు



యాచారం మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్య లపై 1,866 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా సాదాబైనామా, టీఎం -33వే ఉన్నాయి. ఆయా పత్రాలను నిబంధనల ప్రకారం రికార్డులు పరిశీలిం చి, పరిష్కార మార్గం చూపుతాం. సాదాబైనామాల విషయంలో ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తాం . అన్నదాతలు ఆందోళన చెందవద్దు.

–అయ్యప్ప, తహసీల్దార్, యాచారం

అర్హులకు 'భరోసా' ఇవ్వండి

భూ సమస్యలు పరిష్కరించండి: గ్రామస్తులు

యాచారం: అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని, పట్టాదారు, పాసు పుస్తకాలు రాకపోవడంతో రైతు భరోసా పొందలేక పోతున్నామని కొత్తపల్లి రైతులు అన్నారు. సమ స్యను పరిశీలించి, తగిన న్యాయం చేయాలన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండీ ఘనితో కలిసి వినతిపత్రం అందజేశారు. అనం తరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో అనేక భూ సమస్యలు ఉన్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే.. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డికి ఫోన్ ద్వారా విషయం చెప్పారు. భూ సమస్యలు వెంటనే పరి ష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. కార్య క్రమంలో గ్రామస్తులు నారాయణరెడ్డి, జగన్, రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి, జంగయ్య, విప్లవ్‌కు మార్, చంద్రయ్య, యాదయ్య, కృష్ణయ్య, వెంక టయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నిర్వహణ లేక నిరుపయోగం



విజ్ఞానపురికాలనీ జిమ్‌లో ఓ పరికరానికి సాయంగా పెట్టిన రాళ్లు

- కళ తప్పుతున్న ఓపెన్ జిమ్‌లు
- పర్యవేక్షణ లేక మూలన పడుతున్న పరికరాలు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌లు నిర్వహణ లేక నిరుపయోగంగా మా రుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడి పరి కరాలు మూలన పడుతున్నాయి. వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన జిమ్‌ల నిర్వాహణను అధి కారులు పట్టించుకోక పోవడంతో పాడైన పరిక రాలు మరమ్మతుకు నోచుకోవడం లేదు. మరికొన్ని చోట్ల సామగ్రి చోరీకి గురయ్యాయి. కాగా పరికరా లను బాగు చేయించాలని అధికారులకు విన్నవిం చినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల వాసులు ఆరోపిస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

ఇటీవల మంత్రాల చెరువు ఓపెన్ జిమ్‌లోని పరిక రం మీదపడి ఐదేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే. సాయంత్రం వేళ స్థానికంగా ఉండే చిన్నారులు పార్కులు, కమ్యూనిటీ హాళ్లలోని ఓపెన్ జిమ్‌లకు వెళ్తుంటార ని, మరమ్మతులకు నోచుకోని పరికరాలు ఎక్కడ మీద పడతాయోనని కాలనీవాసులు ఆం దోళనకు గురవుతున్నారు. మంత్రాల చెరువు ఘటన పునరావృతం కాకుండా వీలైనంత త్వరగా జిమ్‌లలో పరికరాలకు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

మున్సిపల్ అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డు రాజీవ్‌నగర్, వెం కటరమణ కాలనీల్లోని పార్కుల అభివృద్ధి పను లకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారా నికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యే కంగా నిధులు మంజూరు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు. కార్యక్రమాల్లో నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, రఘునాయక్, అప్పి, చంద్రశేఖర్, మం గులాల్ నాయక్, చింటు, మాధవులు, ఇబ్రహీం, ప్రవీణ్, అంజయ్య, బస్వం, ఖదీర్, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానిం చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో మొదటి సంవత్సరం బైపీసీలో ఆయేషా 430 మార్కులు, ఎంపీసీలో శ్రావణి 452 మార్కులు, హెచ్‌ఈసీలో శిరీష 477 మార్కులు, సీఈసీలో శివరామకృష్ణ 468 మార్కులు, ఒకేషనల్ కోర్సులో ఉత్తమ ఫలితాలు సాధించిన మానస, నికిత, శృతి, శైలజ, రజితలను ఎమ్మెల్యే సన్మానిం చారు. అనంతరం కళాశాల విద్యార్థులకు నోట్ పుస్త కాలు పంపిణీ చేశారు.

విష్ణుసహస్రనామ పారాయణం ముగింపు

షాద్‌నగర్‌రూరల్: హాజిపల్లి రోడ్డులోని భవానీ సహిత సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో 40 రోజులుగా విష్ణుసహస్ర నామ పారాయణం కొన సాగింది. ఈ పారాయణం ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొ న్నారు. కార్యక్రమంలో నాయకులు విశ్వం, చెన్నయ్య, బస్వం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించనున్నారని క్యాంప్ కార్యా లయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 11 గంటలకు దండుమైలా రం, మధ్యాహ్నం 12 గంటలకు ముకునూర్, 1 గంటకు రాయపోల్, 2 గంటలకు పొల్కంపల్లి గ్రామాల్లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రారంభం, శంకుస్థాపనలు చేయనున్నారని పేర్కొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

యాచారం: మండల పరిధి చింతపట్ల గ్రామం లో ఎస్సీలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి నాటి ప్రభుత్వం 2001లో సర్వే నంబరు 210లో ఎకరా 35 గుంటల పట్టా భూమిని కొనుగోలు చేసిందని, అందులో లేవుట్ చేసి నివాస స్థలాలు ఇవ్వాలని పలువురు ఎస్సీలు కోరారు. ఈ మేరకు వారు స్థానిక నాయకులు అమృతసాగర్, లక్ష్మారెడ్డితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే.. ఇళ్ల పట్టాల పంపిణీ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అడవి జంతువుల నుంచి పంటలకు రక్షణ కల్పించండి



తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మంచాల: అడవి జంతువులు పంటపొలాలను నాశనం చేస్తున్నాయని, వాటినుంచి రక్షణ కల్పించి, రైతులను ఆదుకోవాలని సీపీఎం మం డల నాయకుడు పోశమోని కృష్ణ కోరారు. శుక్ర వారం మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ ఎం.వీ.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బంది పడ్డారని, ప్రస్తుత సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి, త్వరగా శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. గ్రామంలోని అడవి జంతువులను గోశాలకు తరలించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరయ్య, వెంకటేశ్, జంగయ్య, మల్లేశ్, కిషన్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మహేశ్వరం: పేదలను ఆదుకునేందుకు ఆర్ట్(అ నితారెడ్డి తీగల) ఫౌండేషన్ పని చేస్తుందని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, ఫౌండేషన్ ఫౌండర్ తీగల అనితారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి అమీర్‌పేట్ గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనం తరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్యం వాకింగ్, యోగ, ధ్యానం, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, నాయకులు రాజేందర్, చంద్రమో హన్, కేజే.ప్రసాద్, రఘుపతి పాల్గొన్నారు.

ఫలించిన ఉపాధ్యాయుడి కృషి

- విద్యార్థులతో కళకళలాడుతున్న ప్రాథమిక పాఠశాల
- టీచర్‌ను సన్మానించిన యూటీఎఫ్ నాయకులు

ఆమనగల్లు: ఆ ఉపాధ్యాయుడి కృషి ఫలించింది. నాలుగేళ్లుగా విద్యార్థులు లేక మూతపడిన ఆ పాఠ శాల.. ఆయన పట్టుదలతో ప్రస్తుతం కళకళలాడు తోంది. గ్రామంలోని 16 మంది చిన్నారులకు 13 మందిని బడిలో చేర్పించి ఔరా అనిపించారు. ఆమ నగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పరిధి గౌరారం పాఠశాల మూతపడిన విషయం తెలిసిం దే. ఎలాగైనా బడికి పూర్వ వైభవం తెచ్చేందుకు విద్యాశాఖ తపనపడింది. అందుకు శెట్టిపల్లి ప్రాథ మిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీని వాసాచారి సమర్థవంతుడని భావించిన విద్యాధికా రులు.. డిప్యుటేషన్‌పై గౌరారం పాఠశాలకు పం పారు. విద్యాధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుం డా గ్రామస్తుల సహకారంతో ఆ గురువు.. పాఠశా లకు నాటి వైభవం తెచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ పాఠశాలను యూటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు గోపాల్‌నాయక్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పబ్బతి ఆంజనేయులు, నాయకులు సరస్వతి, బాలమణి, చంద్రయ్య, సుభాష్‌లు సందర్శిం చారు. సర్కారు బడి పునఃప్రారంభానికి కృషి చేసిన టీచర్ శ్రీనివాసాచారిని అభినందించారు.



ఉపాధ్యాయుడు శ్రీనివాసాచారిని సత్కరించిన యూటీఎఫ్ నాయకులు

ఆత్మవిశ్వాసంతో విజయం ఖాయం

- వ్యసనాలకు చేరువైతే భవిష్యత్తు అంధకారం
- సీఐ గంగాధర్

కడ్తాల్: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చు కోవాలని, ఆత్మవిశ్వాసం.. క్రమశిక్షణతో ముందుకు సాగితే.. విజయాలు మనసొంతం అవుతాయని సీఐ గంగాధర్ అన్నారు. శుక్రవారం మండల పరిధి ముద్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గం జాయి, ఆల్కాహాల్, కల్తీకల్లు, డ్రగ్స్ తదితరవాటిని తీసుకోవడం వలన కలిగే అనర్థాల గురించి అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, వాటికి బానిసైతే భవి ష్యత్తు అంధకారమవుతుందని స్పష్టంచేశారు. ఆన్ లైన్ వేధింపులు, గేమ్‌లు, అఘాయిత్యాలు, సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాటి వలన కలిగే నష్టాల గురించి ఇతరులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం మత్తు పదార్థాల వలన కలిగే నష్టాల గురించి తెలిపే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది రాంకో టి, హెచ్‌ఎం నిర్మల ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గంగాధర్

ఇక్కడి రైతులకు సాయం చేయండి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య
- మంత్రి తుమ్మలకు విన్నపం

మహేశ్వరం: మహేశ్వరం, కందుకూరు మండలాల రైతులకు పెట్టుబడి సాయం (రైతు భరోసా) అంద జేయాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య కోరారు. శుక్రవారం వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని, నగరానికి సమీపానే ఉందన్న సాకుతో ఇక్కడి రైతులకు అన్యాయం చేయడం తగదని పేర్కొన్నారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా సాగు పైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని, వరితో పాటు ఉద్యాన పంటలు పండిస్తారని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి వారికి పెట్టు బడి సాయం అందజేయాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి.. ఉన్నతాధికారులతో మాట్లాడి భరోసా నిధులు విడుదల చేస్తామని హామీనిచ్చారు. యాదయ్యతో కాంగ్రెస్ పార్టీ మహే శ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్ర చంద్రమోహన్ ఉన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేసిన యాదయ్య

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

తుమ్మలూరు మాజీ సర్పంచ్ సురేఖారెడ్డి

మహేశ్వరం: పేదలకు అవేర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పం పిణీ చేయడం అభినందనీయమని తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖారెడ్డి అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని తుమ్మలూరు పం చాయతీ కార్యాలయంలో అవేర్ సంస్థ ఆధ్వర్యంలో మాధవన్‌జీ ఆస్పత్రి వైద్యుల సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 135 మందికి వైద్య పరీ క్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సురేఖారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ప్రతి ఒక్క రు శ్రద్ధ వహించాలన్నారు. వాకింగ్, వ్యాయామం, యోగా, ధ్యానం దైనందిన జీవంతంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు రామిరెడ్డి, మాజీ సర్పం చ్‌లు జంగయ్య, కరుణాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పం చ్‌లు శ్రీహరి ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు, అవేర్ సంస్థ కార్యానిర్వాహక అధికారి వెం కన్న, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తుమ్మలూరులో కొనసాగుతున్న వైద్య శిబిరం

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం



విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న ఉపాధ్యాయులు, నిర్వాహకులు

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియ

కందుకూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ సూచించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావ రణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేదు నూరు మోడల్ స్కూల్, పులిమామిడి జెడ్పీహె చ్‌ఎస్‌లో ప్లాంట్స్ గివింగ్ డే నిర్వహించారు. విద్యా ర్థుల ద్వారా తల్లులకు పండ్ల మొక్కలు, తండ్రులకు నీడనిచ్చే మొక్కలను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..రానున్న రోజుల్లో మొ క్కలు పెంచకపోతే పర్యావరణం దెబ్బతిని మను షుల మనుగడకే ప్రమాదం కానుందన్నారు. మొక్కల పెంపకాన్ని ఓ ఉద్యమంగా చేపట్టాలని కోరారు. విద్యార్థులు గ్రామాల్లో తల్లిదండ్రులతో పాటు అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ ప్రతినిధి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.